

భారత్ షూటింగ్ బాల్ టీమ్ కోచ్‌గా పరుశరాముడు



బుచ్చి జనవరి 31 ప్రభాతవార్త ఫిబ్రవరి నెలలో 1,2 తేదిలలో ఉత్తర ప్రదేశ్‌రాష్ట్రంలో ఘజియాబాద్ పట్టణంలో జరుగుతున్న మొదటి ఏషియన్ షూటింగ్ బాల్‌పోటీలలో పాల్గోన్న భారత జట్టు శిక్షకుడిగా పరుశరాముడు ఎంపికయ్యాడు.ఆంధ్రప్రదేశ్ షూటింగ్‌బాల్ అసోసియేషన్ అద్యక్షులు వెంకటరమణయ్య ఈ ఎంపిక విషయం తెలిపారు. ఈమేరకు ఏషియన్ షూటింగ్ బాల్‌ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ రవీంద్రసింగ్ తోమర్ దగ్గర నుండి ఉత్తర్వులు అందాయని తెలియచేస్తు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. పరుశరాముడు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రదానకార్యదర్శిగా కార్యకలపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మాతా శిశు మరణాలను అరికట్టాలి

నెల్లూరు జనవరి 31, ప్రభాతవార్త-వైద్యం మాతా శిశు మరణాలు అరికట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య ఆదేశించారు. మంగళవారం నగరంలోని సంతపేటలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖా కార్యాలయంలో డీఎంహెచ్ఓ పెంచలయ్య ఆధ్వర్యంలో మాతా శిశు మరణాలపై సబ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలకు రక్తహీనత లేకుండా చూడాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిపై ఉందన్నారు. ఈ సమావేశంలో హెచ్ఓడి గైనకాలజిస్ట్ డాక్టర్ గీతాలక్ష్మి, హెచ్ఓడి జనరల్ మెడిసిన్ డాక్టర్ రామచంద్ర, అనస్థీషియా డాక్టర్ శ్రీనివాసరావు, డెమో శ్రీనివాసరావు, డిపిహెచ్ఎన్ భూలోకమ్మలు పాల్గోన్నారు.

కామాక్షితాయికి బంగారు పట్టీలు బహూకరణ



బుచ్చి జనవరి 31 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయికి నెల్లూరుకి చెందిన కావటూరి శ్రీనివాస్ ,రాధభవానీ అమ్మవారికి 20 గ్రాముల 20 మిల్లీ గ్రాములు బంగారు పట్టీలు శ్రీకామాక్షితాయికి భక్తితో సమర్పించారు.ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు ,ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు దాతల గోత్రనామాలతో పూజలు చేయించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

25వేల కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర



నెల్లూరు అర్బన్, జనవరి 31, ప్రభాతవార్త: ప్రపంచంలో మహిళలకు భారతదేశం సురక్షితమైన దేశం అనే విష యాన్ని దేశవ్యాప్తంగా తన సైకిల్ యాత్ర ద్వారా ప్రపం చానికి నిరూపించే ప్రయత్నం చేస్తూ నెల్లూరు నగరానికి చేరుకున్న ఆల్ ఇండియా సైకిల్ టూరిస్టు ఆషా మాల్వి యను మంగళవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యా లయంలో జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు ఘనంగా సన్మానించి ఆమెను అభినందించారు. తన తల్లి రాజు బాయి ప్రోత్సాహంతో పీజీ పూర్తి చేసుకుని నేషనల్ ప్లేయర్ మౌంట్ నీరింగ్‌గా ఉంటూ వరల్డ్ బుక్ ఆఫ్ రికా ర్డ్స్ ఎట్ మౌంట్ నీరింగ్ సాధించడం జరిగిందని, ప్రపంచంలో మహిళలకు భారతదేశం సురక్షితమైన దేశం అనే విషయాన్ని దేశవ్యాప్తంగా తన సైకిల్ యాత్ర ద్వారా నిరూపించే ప్రయత్నంలో భాగంగా 2022 నవం బరు 1న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ నుంచి తన సైకిల్ యాత్రను ప్రారంభించడం జరిగిందని ఆమె జిల్లా కలెక్టర్‌కు వివరించడం జరిగింది. ఇప్పటివరకు మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో తన సైకిల్ యాత్రను చేసి 8300 కిలోమీటర్ల మేర ప్రయాణించడం జరి గిందని ఆమె తెలిపారు. 25వేల కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరి గిందని, 2023 ఆగస్టు 15న ఢిల్లీకి చేరుకోవడంతో తన సైకిల్ యాత్ర పూర్తవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిత, టూరిజం హోటల్ డివిజనల్ మేనేజర్ శివారెడ్డి, సూపర్‌వైజర్ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి



కావలి, జనవరి 31 ప్రభాతవార్త ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో శీనానాయక్, డిఎస్పీ వెంకట రమణలు పిలుపునిచ్చారు. రోడ్డు భద్ర తా వారోత్సవాల చివరి రోజైన మంగళవారం కావలి జాతీయ రహదారిపై ద్విచక్రవాహనాలపై హెల్మెట్ ధ రించి ర్యాలీలో ఎమ్మెల్యే, ఆర్డీవో, డిఎస్పీ, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని కావలి ప్రజల్ని ఆకర్షిం చారు. హెల్మెట్ దారులై ద్విచక్రవాహనాలు నడుపుతూ చేపట్టిన ర్యాలీ అందర్ని ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. వాహనచోదకుల భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల్లో చిక్కుకున్నప్పుడు హెల్మెట్ ధరిస్తే ప్రాణాపాయం వుండదన్నారు. అలాకాని పక్షంలో ప్రమాదంలో చిక్కుకోవడంతో తలకు తీవ్ర గాయాలైతే ప్రాణాలకు ముప్పువాటిల్లుతుందన్నారు. అందుచేత కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని వారు కోరారు.

రాజకీయ నేతలు ముంగమూరుని స్ఫూర్తిగా తీసుకోవాలి

నెల్లూరు జనవరి 31, ప్రభాతవార్త-వైద్యం అజాతశత్రువుగా పేరుగాంచిన ముంగమూరు.శ్రీధర్‌కృష్ణారెడ్డిని ప్రతి ఒక్క రాజకీయ నేత స్ఫూర్తిగా తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ముంగమూరు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకుల గురించి మంచి చెప్పుకోవటానికి చాలా తక్కువమంది కనపడుతున్నారని అందులో ముంగమూరు ఒకరన్నారు. ఆయన ఎవరని ద్వేషించరని అనవసరమైన మాటలు మాట్లాడరని, ఆయన రాజకీయాల్లో ఉండాల్సిన వ్యక్తి అన్నారు. ఆయన అకాలమరణం పార్టీకి తనకు ఎంతో బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగుప్తా, కాకర్ల.తిరుమలనాయుడు, కప్పిర.శ్రీనివాసులు, కప్పిర.రేవతి, నియామతుల్లా, అమ్మల్లా, దర్శి.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి లాంటి వ్యక్తులను ఎన్నడూ చూడలేదు



వెంకటాచలం, జనవరి 31, ప్రభాతవార్త: ప్రతిపక్ష సభ్యులుగా వ్యవహరించే వ్యక్తులు గతంలో ఈ ప్రాంతానికి మంత్రిగా పని చేసిన సోమిరెడ్డి నిత్యం నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని అసత్య ఆరోపణలు చేయడం హేయమైన చర్య అని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలం మండలంలోని చవటపాళెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గాన్ని గతంలో అనేక మంది శాసనసభ్యులుగా, మంత్రులుగా పని చేశారని, సోమిరెడ్డి లాంటి అవినీతి మంత్రిని ఎన్నడూ చూడలేదన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని, కనీసం టీడీపీకి నాయకులు కూడా దిక్కు లేదని, ఓర్వలేక సోమిరెడ్డి మతిభ్రమించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గడపకు నేరుగా వాటిని తెలుసుకుని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రాజకీయాలకతీతంగా పథకాలను అందజేస్తున్నామన్నారు. గతంలో పెన్షన్ రావాలన్నా, జన్మభూమి కమిటీల సిఫారసుతో తప్ప పెన్షన్ వచ్చేది లేదన్నారు. ఇప్పుడు నేరుగా వలంటీర్లు, సచివాలయం వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేస్తున్నామన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందా కవిత, ఉప ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, ఎంపీడీవో సుస్మిత, తహసీల్దారు కృష్ణ, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య, మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి జగనన్న కాలనీలను సిద్ధం చేయండి



నెల్లూరు కార్పొరేషన్, జనవరి 31, ప్రభాతవార్త: నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసి ఉగాది నాటికి లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు.

స్థానిక భగత్‌సింగ్ కాలనీ, అక్కచెరువు పాడు ప్రాంతాల్లో జరుగుతున్న జగనన్న కాలనీ నిర్మాణ పనులను నగరపాలక సంస్థ కమిషనర్ హరితతో కలిసి మంగళవారం పరిశీలలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. విద్యుత్, విద్యుదీపాలు, మంచినీరు, డ్రైను, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి ఉగాది నాటికి లబ్ధిదారులకు గృహాలను కేటాయించాలని ఆదేశించారు. సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులకు లేఅవుట్ నిర్మాణ పనుల్లో లక్ష్యాలను నిర్దేశించి అభివృద్ధి పనులు పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డీఈలు దయాకర్, శ్రీహరి గోపాల్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం సూపరింటెండెంట్ ఇంజనీర్ సంపత్‌కుమార్, డీఈలు చంద్రయ్య, అనిల్, అర్బన్ తహసీల్దారు నిర్మలానంద బాబా, సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

నచివాలయం తనిఖీ...

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని భగత్‌సింగ్ కాలనీ 54/4, బర్మాషెల్ గుంట 54/3 సచివాలయాలను కలెక్టర్, కమిషనర్ ఆకస్మికంగా సందర్శించారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరును కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఓటుకు ఆధార్ లింకు చేసే కార్యక్రమాన్ని సచివాలయాల వారీగా పటిష్టంగా పూర్తి చేయాలని వారు సూచించారు. వలంటీర్ల ద్వారా అర్హులైన అందరికీ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు మంజూరు చేయించాలని సూచించారు. వలంటీరు పరిధిలోని ప్రజల ఆనారోగ్యాలకు సంబంధించిన వివరాలు, వారికి అందిస్తున్న చికిత్స గురించి ఎప్పటికప్పుడు వివరాలను పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. సిటిజన్ ఔట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు మరింత చేరువ చేయాలని ఆదేశించారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి 4న ఇంటర్వ్యూలు



నెల్లూరుటౌన్, జనవరి 31, ప్రభాతవార్త: జిల్లాలోని నెల్లూరు, ఆత్మకూరు, కావలి, కందుకూరు రెవెన్యూ డివిజన్‌ల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, మినీ అంగన్‌వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, అంగన్‌వాడీ సహాయకులు, పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో అర్హులైన వారికి ఫిబ్రవరి నెల 4వ తేదీన ఆయా రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లోని ప్రాంగణంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఐసీడీయస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.సౌజన్య తెలిపారు. మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి జనవరి 24వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఐదు, మినీ అంగన్‌వాడీ కార్యకర్త ఒకటి, అంగన్‌వాడీ నాయకులు 61 మొత్తం 67 పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె వివరించారు. జనవరి 24వ తేదీ గడువు నాటికి అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టుకు 23, మినీ అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టుకు 8, అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు 137 మొత్తం 168 దరఖాస్తులు అభ్యర్థుల నుంచి అందినట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లు తప్పనిసరిగా తీసుకునిరావాలని, అలాగే ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు వారి వెంట వచ్చే సహాయకులు గుంపులు గుంపులుగా ఉండరాదని, కోవిడ్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆమె స్పష్టం చేశారు. ఫిబ్రవరి 4వ తేదీ నిర్వహించే ఈ ఇంటర్వ్యూలకు చేపట్టాల్సిన నియమ నిబంధనల పట్ల పీడీ సౌజన్య జిల్లాలోని సీడీపీవోలతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. కావలి సీడీపీవో పద్మజకుమారి, ఐసీడీయస్ నెల్లూరు ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయ ఈవో శర్మిష్ట, కేర్ కన్సల్టెంట్ కీర్తి పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ రాజకీయాలకు కేంద్ర బిందువుగా జనసేన




నెల్లూరు,జనవరి31 ప్రభాతవార్త-విద్య రాష్ట్రంలో అధికార వైకాపా, ప్రతిపక్ష తెలుగుదేశ పార్టీలకు ప్రత్యామ్నాయ రాజకీలకు కేంద్ర బిందువుగా జనసేన పార్టీ ఉందని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల పేరొ్నారు. జనసేన పార్టీని క్షే త్రస్థాయి నుండి బలోపేతం చేయటంలో భాగంగా నగరంలోని స్థానిక 10వ డివిజన్‌లో స్థానిక కార్యకర్త హేమచంద్ర ఇండి నుండి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మాజీ మంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి వివేకరుల సమావేశంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు అవసరమని పేర్కొన్నారన్నారు. విలాసవంతమైన జీవితాన్ని వదిలి ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం తమ అధినేత పవన్‌కళ్యాణ్ కు మించిన ప్రత్యామ్నాయం మరోకటి లేదన్నారు. ప్రజలు రెండు పార్టీకలు అవకాశం ఇచ్చి ఇబ్బందులను కొని తెచ్చుకున్నారని, ప్రస్తుతం పవన్‌కళ్యాణ్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, అన్నీ వర్గాల వారు, వైకాపా హయాంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలను కష్టాలనుండి ఆదుకోవాల్సిన ప్రభుత్వం మరింతం భారాలను మోపడం సరికాదన్నారు. తమ అధినేత ఆదేశానుసారం గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయినుండి పార్టీని బలోపేతం చేయటమే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నామని స్పష్టంచేశారు. ప్రజలు తమ అధినేతను ఆదరించాలని కోరారు. జిల్లాలో రాజకీయాలు రసవత్తరంగా మారాయని,వైకాపా నుండి ఒక్కో నాయకుడు బయటకివస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో వైకాపా కాలగర్భంలో కలిసిపోవటం ఖాయమన్నారు. భవిష్యత్ జనసేనదేని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు కాంధర్, ప్రసన్న, అమీన్, ప్రశాంత్‌గౌడ్, హరి, షాజహాన్, చిన్నా, రాజా, ఇంతియాజ్, ఫయాజ్ పాల్గొన్నారు.

సచివాయాలు, విలేజ్ క్లినిక్, ఆర్‌బికె కేంద్రాలకు మోక్షం ఎపుడో?

వరికుంటపాడు,జనవరి28, ప్రభాతవార్త : ప్రజల చెంతనే పరిపాలన సాగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థలను తీసుకురాగా,అందుకు సంబందించి ఒక్కో సచివాలయ పరిధిలో కోట్ల రూపాయాలను వెచ్చించి మండలంలో 12 గ్రామ సచివాలయలకు ,12 రైతు భరోసా కేంద్రాలకు,11 విలేజ్ క్లినిక్ లకు శాశ్వత భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టగా అందులో కొన్ని ప్రారంభం కూడా కాకపోగా,మరి కొన్ని నిర్మాణ దశలో ఆగిపోవడం,మరి కొన్ని పూర్తి అయ్యి కూడా ప్రారంభం కాక పోవడంతో అటు కోట్ల రూపాయల ప్రజాధనం బూడిదలో పోసినట్లు అయ్యింది,ఇటు సచివాలయ సిబ్బంది భవనాలు లేక అరకొర వసతులతో సతమతం అవుతూ నెట్టుకువస్తున్నారు.మండలంలోని తూర్పు రొంపి దొడ్ల, గణేశ్వరాపురం, తారాపు బోయమడుగుల, రామాపురం, జి.కొండారెడ్డివల్లి గ్రామాల్లో సచివాలయాలు పూర్తి కాగా అవి ప్రారంభానికి నోచుకోలేదు.అలాగే వరికుంటపాడు,కాంచెరువు,తోటలచెరువుపల్లి,పెద్దిరెడ్డివల్లి,విరువూరు, గ్రామాల్లో సచివాలయ భవనాలు నిర్మాణ దశలో ఆగిపోయాయి.తిమ్మారెడ్డివల్లి సచివాలయ ప్రారంభం దశలో ఆగిపోవడం విశేషం ..భవనాలు పూర్తి అయినప్పటికి మండలంలో అధికార పార్టీ లో వర్గలా కుమ్ములాట వలన ,ఎమ్మెల్యే రాకపోవడంతో ప్రారంభం కావడం లేదు ...అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్లు,.పూర్తి అయిన ఎమ్మెలే ్య రాలేదనే కారణంతో ప్రారంభంనాకి నోచుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.కొన్ని గ్రామాల్లో ఆర్‌బికె కేంద్రాలు పూర్తి అయినప్పటికి అవి కూడా ప్రారంభానికి నోచుకోక అద్దె భవనాలలో సౌకర్యాలు లేక వచ్చిన ఎరువులను,మందులను నిల్వచేయడం కోసం వివిఎ లు నానా అవస్థలు పడుతున్నారు గ్రామీణ స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన విలేజ్ క్లినిక్ లకు సంబందిత సిబ్బ ంది ఉన్న వారు గ్రామాల్లో అందుబాటులో ఉండటానికి సౌకర్యాలు లేక వైద్యం అందించలేని పరిస్థితి నెలకొంది...ఇలా కోట్ల రూపాయలను ఖర్చు చేసిన ఆ శాశ్వత భవనాలు అందుబాటులోకి తెలేకపోవడం వెనుక అధికారుల నిర్లక్ష్యమా లేక నేతల స్వయంకృపాదమా అనేది తెలియటం లేదు ,అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేసేలా ...కాబట్టి జిల్లా అధికారులు స్పందించి పూర్తి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు అయిన భవనాలు ప్రారంభం అయ్యేలా వేడుకుంటున్నారు.





దోపిడీ పోవాలి...అభివృద్ధి కావాలి !



కావలి, జనవరి 31 ప్రభాతవార్త: కావలి నియోజకవర్గంలో దోపిడీ పూర్తి స్థాయిలో సఫలమైందని, అభివృద్ధి మాత్రం విఫలమైందని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి పట్టణం ట్రంకురోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద కావలి ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం 'దోపిడీ పోవాలి...అభివృద్ధి కావాలి, సేవ్ కావలి' కరపత్రాన్ని నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, సిపియం పట్టణ ప్రధాన కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నేత కె.నరసింహం, సిపిఐయంయల్ న్యూడెమోక్రసీ నేత కరవది భాస్కర్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిశల్, సిపిఐయంయల్ నేత లక్ష్మిరెడ్డి, ఆలిండియా పార్వర్డ్ బ్లాక్ నాయకులు పసుపులేటి మహేష్, ముస్లిం మైనార్టీ నాయకుడు సయ్యద్ హఫీజ్, మహిళా నాయకురాలు శ్యామల, టిడిపి ఎస్సీ సెల్ నేత దావులూరి దేవకుమార్, జనచైతన్య వేదిక నేత ప్రవీణ్, జనసేన పార్టీ నాయకుడు నాగార్జున, రిషి తదితరులు పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో కావలి నియోజకవర్గ అభివృద్ధి ఆవగింజతైనా లేదని దోపిడీ మాత్రం హిమాలయాల ఎత్తు వుందని విమర్శించారు. గత టిడిపి ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తయిన అమృత పథకం, రోడ్లు, కాలువలు,మురికినీటి శుద్ధి కేంద్రం వంటి మిగిలిన పనులు పూర్తి చేయలేని అసమర్ధ పాలన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి చేస్తున్నారని దుయ్యబట్టారు. కావలి మున్సిపాల్టీని అవినీతికి కేంద్రంగా అభివృద్ధి చేశారని ఎద్దేవ చేశారు. మున్సిపాల్టీని అడ్డంపెట్టుకొని ఉద్దేశపూర్వకంగా కౌన్సిల్ లేకుండా తన పెత్తనం మాత్రమే సాగేలా ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి వున్నారన్నారు. అవసరాలకు ఆసరాగా చేసుకొని అవినీతికి గేట్లు బార్లా తీసి అవినీతికి కెరాఫ్ అడ్రస్సుగా ఈ మున్సిపాల్టీని మార్చారన్నారు. కావలి మున్సిపాల్టీలో పనులు చేయించుకోలేక, ముడుపులు ముట్టచెప్పలేక ప్రజల జీవితాలు చిద్రమయ్యాయన్నారు. కనీసం పారిశుధ్య పనులు కూడా సక్రమంగా జరగడం లేదన్నారు. పందులు, కుక్కలు, దోమల దాడులతో ప్రజలు నానా యాతనలు పడుతున్నారన్నారు. అమృత పథకం కింద మంజూరైన వాటర్‌ట్యాంకులు, పైపులైన్లు నిరుపయోగంగా పడి వున్నాయన్నారు. మున్సిపల్ అధికారులు అవినీతి ముడుపులకు తలొగ్గి పట్టణంలో అక్రమంగా అపార్ట్‌మెంట్ల నిర్మాణాలకు, పార్కింగ్ లేని షాపింగ్ మాల్స్‌కు అనుమతులు ఇచ్చి ప్రజల్ని ఇబ్బందిపెడుతున్నారన్నారు. తుమ్మలపెంట, బట్లదిన్నె, తాళ్ళపాళెం రోడ్డుకు మోక్షం లేదన్నారు. పెద్దపవని ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుందన్న చందంగా వుందన్నారు. అక్రమ గ్రావెల్, లేఅవుట్లకు కావలి కేంద్రంగా మారింది...కావలి నియోజకవర్గంలో అక్రమ గ్రావెల్ మాఫియా పేట్రేగిపోతోందన్నారు. ఇష్టారాజ్యంగా అక్రమ లేఅవుట్లు రాజ్యమేలుతున్నాయన్నారు. కావలిలో దోపిడీ, అవినీతి జరుగుతున్నాయని స్వయంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఒప్పుకోవడం ప్రజలు గమనించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా, కల్తీ ఇసుక అమ్మకాల, గ్రావెల్ అమ్మకాలతో వందల కోట్ల రూపాయలు వైసిపి నేతలు గడించారన్నారు. సహజ వనరులైన కాలువలు, చెరువులు, కుంటలు, మట్టిని దోపిడీ చేశారన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, కాలువలు, శివారు ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించలేని దుస్థితిలో కావలి ఎమ్మెల్యే వున్నారన్నారు. ట్రంకు రోడ్డు విస్తరణ ఎక్కడ వరకు వచ్చిందని ఎమ్మెల్యేని ప్రశ్నించారు. దగదర్తి భూములలో ఎన్ని పరిశ్రమలు వచ్చాయో ఎమ్మెల్యే చెప్పాలన్నారు. 90 శాతం పనులు పూర్తయిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఎందుకు ఇవ్వలేదన్నారు. యువతకు ఉద్యోగవకాశాలు కల్పించలేక క్రికెట్ మేళాలు నిర్వహిస్తున్న కావలి ఎమ్మెల్యే అని ఎద్దేవ చేశారు.క్రికెట్ మేళాలు అవసరం లేదని జాబ్‌మేళాలు కావాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. నియోజకవర్గంలో దళితులపై దాడులకు దిగవద్దని, వేధింపులకు గురి చేయవద్దని, దళిత బిడ్డలను శవాలుగా మార్చవద్దని ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కావలి సహజ వనరుల దోపిడీపై ప్రజలు ఎమ్మెల్యేను నిలదీయాలని పిలుపునిచ్చారు. దోపిడీ పోవాలి, అభివృద్ధి కావాలి, సహజ వనరుల దోపిడీ నుంచి కావలిని రక్షించుకుందాం అన్న నినాదంతో చేపట్టిన ఈ ఉద్యమంలో ప్రజలు, అన్ని వర్గాల వారు పాల్గొని కావలి నియోజకవర్గాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

ఆర్టీసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి



కావలి రూరల్, జనవరి 31 ప్రభాతవార్త: కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం దాటిన తర్వాత విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఆర్టీసి బస్సు మోటార్‌సైకిల్‌పై వెళ్తున్న కాటంగారి శ్రీనివాసులును(40) ఢీకొనడంతో మృతి చెందాడు. కావలి రూరల్ పోలీసులు సమాచారం మేరకు కావలి రూరల్ మండలం పెదరాముడిపాళెం గ్రామానికి చెందిన కాటంగారి శ్రీనివాసులు సముద్రంలో వేటకు వెళ్తుండేవాడు. కాటంగారి శ్రీనివాసులు అత్త ఊరు బోగోలు మండలం జువ్వలదిన్నె వద్ద పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. రెండు సంవత్సరాల క్రిందట కావలి మండలం రామాడిపాళెం వద్ద రెండెకరాలు పొలం కౌలుకు తీసుకొని వరి పైరు వేసుకునేవాడు. ఈ క్రమంలో మంగళవారం పొలానికి వెళ్లి తిరిగి ఇంటికి మోటార్‌సైకిల్ మీద వస్తుండగా అన్నగారిపాళెం సమీపాన సబ్‌స్టేషన్ వద్ద నెల్లూరు నుండి కొత్తసత్రం వెళ్తున్న ఆర్టీసి బస్సు అతివేగంగా వచ్చి కాటంగారి శ్రీనివాసులను ఢీకొట్టింది. దీంతో ఆయనకు దెబ్బలు తగిలి అక్కడే పడిపోగా 108 వాహనంలో కావలి ఏరియా వైద్యశాలకు తరలించగా మృతి చెందాడు. కావలి రూరల్ ఎస్ఐ వీరేంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తహసిల్దారుకి ఎంప్లాయిస్ అసోసియేషన్ సన్మానం

వింజమూరు జనవరి 31 ప్రభాతవార్త: వింజమూరు తహసిల్దారు చొప్పా రవీంద్రబాబును మంగళవారం ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వింజమూరు శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. 74 వ గణతంత్రం దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా తహసిల్దారు చిరు సన్మానం చేయడం జరిగిందని వింజమూరు మండల శాఖ అధ్యక్షులు బి.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో కోశాధికారి నాగేంద్రప్రసాద్, నరేంద్ర,ఒ.నారాయణ.ఎ.నాగిరెడ్డి, రెవిన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం సిబ్బంది పనితీరు మార్చుకోవాలి



ఉదయగిరి జనవరి 31 ప్రభాతవార్త: ఉదయగిరి మండలంలోని కొండాయ పాలెం ,తిరుమాలపురం, సచివాలయా లను ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ ఆఖస్మిక ంగా తనీఖి చేశారు.ఈ మద్యకాలంలో పనితీరులో ప్రజల నుండి వ్యతిరేఖతను పొందిన కొండాయ పాళెం సచివాల యాన్ని సందర్ శించిన ఆయన సచివాలయ సిబ్బంది పనితీరును ,బయోమెట్రిక్ హాజరును,డ్రస్సుకోడును నిబంధనలకు అణుగుణంగా ఖచ్చితంగా పాటించి తీరాలని లేని పక్షంలో పై అధికారుల సిఫారసుల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుమలాపురం సచివాలయాన్ని సందర్శించిన ఆయన ప్రస్తుత పరిస్థితులను సిబ్బంది యొక్క ఇబ్బందులను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అమర్‌నాద్‌రెడ్డి,మండల కో ఆర్డినేటర్ ఇమ్రాన్, ఉన్నారు.

ముంగమూరుకి నివాళులర్పించిన ధర్మవరం

నెల్లూరు జనవరి 31, ప్రభాతవార్త-వైద్యం దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముంగమూరు.శ్రీధర్‌కృష్ణారెడ్డి వర్ధంతి సందర్భంగా నగరంలోని ఉస్మాన్ సాహెబ్ పేటలో ఉన్న ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు మంగళవారం శ్రీధర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ మరణించారని, వారి మరణం తనను ఎంతో బాధించిందని, తెలుగుదేశం పార్టీకి ఆయన మరణం తీరనిలోటన్నారు. ఆయన నెల్లూరు నగర ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. శ్రీధర్‌కృష్ణారెడ్డి తనయుడు ముంగమూరు.చైతన్యకి వారి కుటుంబసభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం.గణేష్‌కుమార్, మహంకాళి.వెంకటరమణయ్య, కల్వకుంట్ల.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ధూప దీప నైవేద్యం మంజూరు చేయించాలి

వెంకటాచలం జనవరి 31 ప్రభాతవార్త: హిందూ దేవాలయాలకు దేవాదాయ ధర్మదాయ శాఖ నుండి ధూపదీప నైవేద్యం పధకం మంజూరు చేయించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి చవటపాళెం పరమేశ్వరి అమ్మవారి దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఆరుమూళ్ళ మురళీ వీనతీ పత్రం అందజేశారు.గ్రామీణ ప్రాంతాములో ఉండే దేవాలయాలకు అస్తులు లేని గతంలో పెద్దలు పూజలు చేశావారని ధూపదీప నైవేద్యంచేయటానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వంతో మాట్లడి ధూపదీప నైవేద్యం మంజూరు చేయించాలన్నారు.



ట్యాలెంట్ టెస్టు ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు

వింజమూరు జనవరి 31 ప్రభాతవార్త: వింజమూరులోని శ్రీవివేకానంద కళాశాలలో నియోజకవర్గ స్థాయి టాలెంట్ టెస్టులో రవి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచారు. మంగళవారం స్థానిక రవి ఉన్నత పాఠశాలలో అపస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ట్యాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరచిన జి.జయప్రకాష్‌రెడ్డి, ఎన్ మోక్షజ్ఞ,జి.వెంకటరిజేంద్రను పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి,మహేష్‌లు విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు ట్యాలెంట్ టెస్టు పాల్గోనడంతో జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవచ్చునని అన్నారు.పోటీ పరిక్షలకు ఇలాంటి ట్యాలెంట్ టెస్టు ఉపయోగపడుతాయని పేర్కున్నారు.



ఎబిసి డబ్ల్యూ శ్రీదేవికి ఘన సన్మానం

ఆత్మకూరు జనవరి 31 ప్రభాతవార్త ఆత్మకూరు డివిజన్ ఎబిసిడబ్ల్యూ శ్రీదేవమ్మను సంక్షేమాధికారులు ఘనంగా సన్మానించారు.ఇటీవల ఆమెకు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా ఆమెకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.ఆత్మకూరు డివిజన్ పరిధిలోని సంక్షేమా ధికారులు,సిబ్బంది సంయుక్తంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఎబిసిడబ్ల్యూ శ్రీదేవి మాట్లాడుతు ప్రతి ఒక్కరు అవార్డు అందుకునే విధంగా పనిచేయాలనిసూచించారు. బిసివసతిగృహాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కోరారు.ఈకార్యక్రమంలో వార్డన్లు ,సిబ్బంది ఉన్నారు.



మాభూమిని మాకు అప్పగించండంటు వినతి

సంగం జనవరి 31ప్రభాతవార్త సంగం మండలం తరుణాయి గ్రామానికి చెందిన గంటా కిష్టయ్య,గంటా కరుణ భర్త నందకుమార్‌కి మొదటి భూపంపీణి కార్యక్రమంలో సిజెఎఫ్ఎస్ ల్యాండ్‌ను 1980లో,2005 ఎస్సి,ఎస్టిలకు జిల్లా కలెక్టర్ ఇవ్వడం జరిగిందని ఆల్ ఇండియా ఎస్సి,ఎస్టి బిసి మైనార్ట్ వెల్ఫేర్ రాష్ట్ర అద్యక్షులు గంటా నరసింహులు తెలిపారు. అయితే ఆభూములు ప్రస్తుతం లబ్ధిదారులకు తెలియకుండా కొం తమంది అమ్మివేశారని ఆయన ఆరోపించారు. ఈభూమిని ఎవ్వరు అమ్మారు.ఎవ్వరికి అమ్మేరో విచారిం చాలని బాధితులు తహసిల్దారు ప్రసన్న లక్ష్మీకి వినతి పత్రం అందజేశారు. అమ్మకం జరిపిని భూమి తమ దని గంటా కృష్ణయ్య,కరుణా సమాచార చట్టం ద్వారా కోరినట్లు నరసింహులు తెలిపారు.ఈవీరికి అన్యాయం చేసిన అధికారులపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



శానిటరీ ఇన్స్‌పెక్టర్‌పై వెంటనే చర్యలు చేపట్టాలి

కావలి, జనవరి 31 ప్రభాతవార్త కావలి పట్టణ మున్సిపాల్టీ 4వ డివిజన్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావుపై వెంటనే చర్యలు చేపట్టాలని సిఐటియు నేతలు, మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు కమిషనర్ బి.శివారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, నాయకులు బి.కృష్ణయ్య, యూ నియన్ నాయకులు తురక శీనయ్య, బిరదల మహేష్, జలదంకి బాబు, ఒంగోలు రమేష్, పాముల శీన ్యయ్య, పరుసు చిన్నమ్మ తదితరులు పాల్గొని మాట్లాడారు.శానిటరీ ఇన్స్ పెక్టర్ నాగేశ్వరరావు ఉద్దేశపూర్వ కం గా కార్మికులను రకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. కార్మికుల్ని వివిధ రకాలుగా బెదిరి స్తున్నాడన్నారు. ప్రశ్నిస్తే ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. సెలవు రోజుల్లో కూడా కార్మికుల చేత పని చేయిస్తున్నాడన్నారు. సెలవులు అడిగితే బెదిరిస్తున్నాడన్నారు. ఇతని పోకడలపై గత రెండు నెలల క్రితం మున్సిపల్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఈ శానిటరీ ఇన్స్ పెక్టర్‌లో ఎటువంటి మార్పు రాలేదన్నారు. ఇన్స్ పెక్టర్ నాగేశ్వరరావుపై చర్యలు చేపట్టకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరికలు చేశారు.

యువజన విభాగం సభ్యుడు చీర్లకు ఘన సన్మానం

బుచ్చి జనవరి 31 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాలెం టౌన్‌లోని స్థానిక జొన్నవాడ రోడ్డు సెంటర్ నుండి యువజన విభాగం సభ్యుడుగా ఎన్నికైన చీర్లప్రసాద్‌యాదవ్ ఊరేగింపు కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణా సంచిన కాల్చారు సంబరాలు నిర్వహించారు. అనంతరం వైకాపా నాయకులు చీర్ల మురళీ,చెర్లో సతీష్‌రెడ్డి,చీర్ల ప్రసాద్‌యాదవ్ కేకును కట్ చేశారు.ఈ సందర్భంగా యువజన విభాగం నాయకులు చీర్ల ప్రసాద్‌యాదవ్ మాట్లాడుతు నాపైన నమ్మకంతో ఇంతటి బాధ్యతులు అప్పగించిన ఎమ్మేల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి యువజన విభాగం అద్యక్షులు నల్లపరెడ్డి రిజిత్‌కుమార్‌రెడ్డికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి యువతకు చేస్తున్న కార్యక్రమాలు గురించి వివరించి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు విల్సన్,చీర్ల ప్రసాద్ అభిమానులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.







వెంకటాచలం మండలంలోని చవటపాళెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందా కవిత, ఉప ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, ఎంపీడీవో సుస్మిత, తహసీల్దారు కృష్ణ, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య, మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





నెల్లూరు రూరల్ వైసీపీలో జరిగే పరిణామాలపై సమీక్షించేందుకు వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాస్ రెడ్డి మంగళవారం నెల్లూరు డీఆర్ ఉత్తమ్ హోటల్‌కు చేరుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలతో భేటీ అయ్యారు.

నేటి నుంచి రెండు రోజుల పాటు మండలంలో విష్ణు శంఖారావం

బిట్రగుంట, జనవరి 31 ప్రభాతవార్త: బోగోలు మండలంలో ఫిబ్రవరి 1వ తేది నుండి 2వ తేది వరకు రెండు రోజుల పాటు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో విష్ణు శంఖారావం కార్యక్రమాన్ని మండలంలో నిర్వహిస్తున్నట్లు ఆయన ముఖ్యఅనుచరుడు అనంతరాజు బాలకృష్ణరాజు మంగళవారం విలేకర్లకు తెలిపారు.ఈ శంఖారావం ఫిబ్రవరి 1న సిద్దనపాళెంలో, 2న జువ్వలదిన్నె గ్రామంలో నిర్వహిస్తారని తెలిపారు. నియోజకవర్గంలో రెండు సార్లు శాసనసభ్యుడుగా ఎన్నికై తనకున్న పరిచయాలతో ప్రతి ఒక్కరిని కలిసి ప్రజా సమస్యలపై పరిష్కారం కొరకు భరోసా కల్పించే విధంగా మరోమారు శాసనసభ ఎన్నికలలో పోటీ చేసేందుకు సమాయత్తమయ్యేందుకు ప్రజల ఆశీర్వాదాలు పొందాలని శంఖారావం రూపొందించబడిందన్నారు. కావున మాజీ ఎమ్మెల్యే శ్రేయోభిలాషులు, మిత్రులు, అనుచరులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి బియ్యం వితరణ



బిట్రగుంట, జనవరి 31 ప్రభాతవార్త బోగోలు మండలం బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు దాతల సహకారంతో నిర్వహించబడుతున్న మధ్యాహ్న భోజన పథకానికి సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కాండ్ర సతీష్‌నాయుడు తన యువనేస్తం ద్వారా మంగళవారం 250 కేజీల బియ్యాన్ని కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, అవార్డు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు బాలశైలజలు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు చాలా మంది పేద, మధ్యతరగతి కుటుంబాల నుండి ఆర్థిక స్థోమత లేని వారే వున్నారని వారికి విద్య దూరం కాకూడదన్న ఉద్దేశంతో కాండ్ర సతీష్‌నాయుడు ఏడాది పొడవునా భోజన వసతి కోసం బియ్యం వితరణగా అందజేయడం గర్వించదగ్గ విషయమన్నారు. యువనేస్తం సభ్యులు బాపట్ల వెంకటపతి, జయంపు కనకయ్య, పీట్ల ప్రత్యూష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రామస్వామిపాళెంలో సివిల్ రైట్స్‌డే

బిట్రగుంట, జనవరి 31 ప్రభాతవార్త బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వామిపాళెం గిరిజన కాలనీలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్‌డే నిర్వహించారు. డివ్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంటరానితనం నిర్మూలన, పిసిఆర్, పిఓఎ చట్టాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రమాణం నిర్వహించారు. ఇవోపిఆర్‌డి శ్రీదేవి, గ్రామసర్పంచ్ గండూరు మంజుల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అంకితభావమే అవార్డుకు మూలం



కోవూరు, జనవరి 31 ప్రభాతవార్త : సాంఘిక సంక్షేమ శాఖలో ఏఎస్‌డబ్ల్యూగా పనిచేస్తున్న వి. మనోజ్‌కుమార్ ఇటీవల గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు చేతుల మీదుగా అవార్డు అందుకోవడం తమ సంక్షేమ శాఖ పేరు మరింత ఇనుమడింపజేసిందని సీనియర్ వసతి గృహ సంక్షేమాధికారి వెంకటయ్య, రాంబాబులు తెలిపారు. కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో మంగళవారం కోవూరు, ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు మండలాలకు సంబంధించిన సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమాధికారులు ప్రత్యేకంగా సమావేశమై అవార్డు గ్రహీత మనోజ్‌ను శాలువా, పూలమాల మెమెంటోతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావం వసతి గృహాలను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ఆయన చూపిన సూచనలు అవార్డు దక్కిందన్నారు. అటువంటి అధికారుల పర్యవేక్షణలో తాను పనిచేయడం తనకెంతో గర్వకారణంగా ఉందన్నారు. వసతి గృహానికి తాను ఎప్పుడు వచ్చినా విద్యార్థులతో స్వయంగా మాట్లాడడం, వారిలో దాగి ఉన్న క్రీడానైపుణ్యాలను వెలికి తీసేలా చొరవ తీసుకోవడంలో ఆయన దిట్ట అన్నారు. సన్మాన గ్రహీత మనోజ్ మాట్లాడుతూ సంక్షేమాధికారుల సహకారం, జిల్లా అధికారుల ఆదేశాలను సక్రమంగా నిర్వహించడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు తనలో మరింత బాధ్యత పెంచిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారులు నాగరాజు, సునీత, పద్మ, మేరీ సుప్రజ, నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు, కామేశ్వరి, వెంకట్రావు, కార్యాలయ పర్యవేక్షకులు దయాకర్‌లు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభావతి మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు పి. హితేష్ కుమార్, మనోజ్‌ను శాలువా, పూలమాలతో సత్కరించారు.

వాహనచోదకులు తగిన పత్రాలు కలిగి ఉండాలి



కోవూరు, జనవరి 31 ప్రభాతవార్త : రహదారిలో వాహనాల్లో ప్రయాణించే డ్రైవర్లు తప్పనిసరిగా ఆ వాహనాలకు సంబంధించిన పత్రాలు, లైసెన్స్ కలిగి ఉండాలని రవాణ శాఖ అధికారి పూర్ణచంద్రరావు అన్నారు. కోవూరులోని జాతీయ రహదారిలో మంగళవారం ఆయన ఆటోలు, మోటార్ సైకిళ్లు, ఇతర వాహనాలను ఆకస్మికంగా పరిశీలించి సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ ఏసి కోవూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనచోదకులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, దీంతో పాటు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను వాహనంలోనే ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన వాహనచోదకులకు సూచించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారికి కూడా శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. సీజ్ చేసిన వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

వైభవంగా పల్లకి సేవ



కోవూరు, జనవరి 31 ప్రభాతవార్త : కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి మందిర 22వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం అమ్మవారు చందనాలంకారంతో ప్రత్యేకంగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గూడలి మనోహర్ శర్మ ఆధ్వర్యంలో ప్రాత: కాలమునే అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమ పూజ కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు. అనంతరం అమ్మవారికి 108 కలసాలతో సామూహికంగా పంచద్రవ్యాలతో అభిషేక పూజలను కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. కేవలం మహిళా భక్తులతో పల్లకి సేవ కార్యక్రమాలను చేపట్టడం విశేషం. పల్లకి సేవ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మొలకల శ్రీనివాసులురెడ్డి-సుప్రజ దంపతులు వ్యవహరించారు. చందనాలంకారం ఉభయకర్తలుగా సన్నపురెడ్డి రమణారెడ్డి-శేషమ్మ దంపతులు వ్యవహరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆలూరు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌రెడ్డి, స్వరూప్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.

సర్పంచ్‌ల ప్రతినిధిని అభినందించిన రాధన్న



కోవూరు, జనవరి 31 ప్రభాతవార్త : కోవూరు ని యోజకవర్గ సర్పంచ్‌ల ప్రతినిధిగా ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిచే ఎంపిక చేసిన గంగవరం సర్పంచ్ వై. లక్ష్మీకుమారిని మంగళవారం ఏ ఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఫిబ్రవరి1వ తేది తాడేపల్లిలో జరిగే ము ఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి కార్యక్రమానికి లక్ష్మీ కుమారి హాజరవుతున్నందున ఆమెను ప్రత్యేకంగా అభినం దించడం జరిగిందన్నారు. తనను సర్పంచ్‌ల ప్రతిని ధిగా ఎంపిక చేసిన కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు.

ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పించాలి



సైదాపురం, జనవరి 31, ప్రభాతవార్త: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డులు కలిగిన ప్ర తి ఒక్కరికి ఉపాధి పని కల్పించాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. సైదాపురం పంచాయతీ పరిధిలోని తిమ్మసముద్రం గ్రామంలో ఉపాధి పథకం ద్వారా చేస్తున్న పనులను మంగళవారం ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకంలో జాబ్‌కార్డులు కలిగిన వారికి తప్పకుండా పని కల్పించి కూలీల శాతం పెంచాలన్నారు. అదేవిధంగా ఉపాధి పనులకు వచ్చిన కూలీలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పనులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం దాడిశెట్టిపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డులు కలిగి పనులకు రాని వారికి అవగాహన తెలిపారు. ఆయన వెంట ఏపీవో మురళీ, టెక్నికల్ అసిస్టెంట్ సురేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ శివ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి



సైదాపురం, జనవరి 31, ప్రభాతవార్త: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. సైదాపురంలోని మండల పరిషత్ ప్రా థమిక పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారంలో ఒకరోజు పరిశీలనలో భాగంగా పాఠశాలను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలలో 5 మంది పిల్లలకు పిజియోథెరపీ నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని, లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకోవడం జరు గుతుందన్నారు. ఈ పాఠశాల పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

హైస్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు



సైదాపురం, జనవరి 31, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సైదాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, ఎంఎస్ కాలనీలో లీగల్ సర్వీసెస్ కమిటీ గూడూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు ఏజెఎఫ్‌ఎంసీ కోర్టు మె జిస్ట్రేట్ లోకనాథం వీధి బాలలు, వారి పరిరక్షణ, న్యాయ సూచనలు పలు విషయాలపై సూచనలు, సల హాలు అందించారు. ఈ కార్యక్రమంలో సైదాపురం ఎస్ఐ ఉమాశంకర్, అరవ పార్వతయ్య, గ్రామ సర్పంచు వెందోటి శారదమ్మ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బహుజనులను చైతన్యపరచడమే తమ లక్ష్యం



సైదాపురం, జనవరి 31, ప్రభాతవార్త: బహుజనుల ను అన్ని విధాలుగా చైతన్యపరచడమే తమ లక్ష్య మని ఆలిండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షుడు డేగా రవి రాఘవేంద్ర తెలిపారు. ఆ ఫోరం ఆధ్వర్యంలో బహుజనులంతా ఒక్కటిగా ఉండాలనే ఉద్దేశంతో ప్రారంభమైన చైతన్య రథ యాత్ర సైదాపురం మండలంలో 5వ రోజున కొనసాగుతుంది. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని వేములచేడు, నలబట్లపల్లి, జాఫలాపురం, తిప్పిరెడ్డిపల్లి, చాగణం, ఎర్రసంగం గ్రామాల్లో చైతన్య రథయాత్ర జరిగింది. ఈ సందర్భంగా డేగా రవి రాఘవేంద్ర మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్, ఇతర కులాల్లోని పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించి సామాజిక హక్కుల కోసం పోరాటం చేస్తున్నామన్నారు. బహుజనులందరూ ఏకంగా ఉండి రాజ్యాధికారం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధానంగా ప్రతి ఒక్కరూ అక్షరాస్యత సాధించాలని కోరారు. బహుజనుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ వారి బతుకుల్లో వెలుగులు నింపడమే బహుజన చైతన్య రథయాత్ర ఉద్దేశమన్నారు. సైదాపురం మండలంలో 5వ తేదీ వరకు ఈ రథయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయకుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరు గోపాల్, రాష్ట్ర సాంస్కృతి విభాగం సభ్యుడు చనుమూరు క్రాంతి, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు మణికుమార్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ కుంచం ప్రసాద్, మండల అధ్యక్షుడు కోడూరు వెంకటేశ్వర్లు, ఇండ్ల కుమారి, వెలంపల్లి రమేష్, పొట్టేళ్ల ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు మల్ల వరపు కోటి, డేగా జగన్మోహన్‌రావు, జువ్వల శ్రీను, పాలేపు రవి, పాలేపు వేమయ్య, కోటయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 56మంది రెడీ



నెల్లూరు జనవరి 31, ప్రభాతవార్త-వైద్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోని శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని తెలుగు దేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ 175కి 175కి ఎందుకు సీట్లు రాకూడదని ఆయన అన్నారన్నారని అబ్దుల్ గుర్తుచేశాడు. ఈ ప్రభుత్వం నడిపే రాజుపై ఆయన ఎమ్మెల్లే, మంత్రులు, ఎంపీలకే, ప్రజల్లో కూడా పూర్తిగా నమ్మకం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ కంపెనీలన్నీ దివాళా తీసే స్థాయికి జగన్ తీసుకురావడంతో పలు కంపెనీల నుంచి వేలాదిమంది ఉద్యోగులను తొలగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 500వందల కంపెనీలని కొన్ని కంపెనీలని రాకుండా చేశారని ఆయన ఆరోపించారు. ఏషియన్ పేపర్ మిల్లును రూ.25 వేల కోట్లతో రామాయపట్నంలో రావాల్సిన దానిని తరిమేశారన్నారు. ఈ జిల్లాలో చూస్తేనే నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీకి వ్యతిరేకంగా మాట్లాడుతు న్నారని, ఆపార్టీ అయోమయస్థితిలో ఉందనే దానికి ఇంతకంటే నిదర్శమేముందన్నారు. జగన్ ఏమి చేశాడో చెప్పుకునే పరిస్థితి లేక టీడీపీలో చేరేందుకు ఎమ్మెల్యేలు అధిష్టానానికి అప్లికేషన్లు పెట్టుకుని ఉన్నారని, ఇక చంద్రబాబు గేట్లు ఎత్తడమే తరువాయన్నారు. రాష్ట్రంలో 50, 60మంది ఎమ్మెల్యేలు ఎప్పుడెప్పుడు జంప్ అవుదామని రెడీగా ఉన్నారని ఆయన తెలిపారు. అధికారం ఉందని ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తే ప్రజలు వాతలు పెడతారని అబ్దుల్ హెచ్చరించాడు. లోకేష్ పాదయాత్రపై జగన్ పాఠశాలలో చదివేవారు, ఒక వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉంటే దాని మీద హాస్యాస్పదంగా మాట్లాడడం నీచాతినీచంగా ఉందన్నారు. ఆ పార్టీలో ఉన్న వారికి విలువలు తెలియవని తారకరత్న గురించి మాట్లాడడం బుద్ధి జ్ఞానం లేనివారు మాట్లాడే విధంగా మాట్లాడుతున్నారని తీవ్రస్థాయిలో అజీజ్ విమర్శించారు. వైసీపీ నేతలు ప్రజల వద్దకు వెళుతుంటే ప్రజలు వారికి చెప్పులు చూపిస్తున్నారని, టీడీపీ వారిని హత్యలు చేయడం, దాడులు చేయడం అక్రమ కేసులు పెట్టడం లాంటి అఘాయిత్యాలు ఎన్నో చేశారని, జగన్‌ని చూసుకుని రెచ్చిపోయిన వారందరూ ఎక్కడికి వెళ్ళిపాతారో చూసుకోవాలన్నారు. సొంత పార్టీ నేతల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేస్తున్నారని, టీడీపీ నేతల ఫోన్లు టాప్ చేసే అలవాటు జగన్‌కి ఉందన్నారు. జగన్ స్థానిక ఎమ్మెల్యేలను చూసుకుని పోలీసు వ్యవస్థ తీవ్రంగా రెచ్చిపోయిందని ఎవరిపైన ఏ విధంగా కేసులు పెటమంటే అలా పెట్టారని, జిల్లా ఎస్పీకి ఎవరైతే చెప్పి అక్రమ కేసులు పెట్టించారో వారినే కాపాడుకునే స్థితిలో లేరని, మరి జిల్లా ఎస్పీని ఎం కాపాడు తారన్నారు. మాతంగి.కృష్ణపై విచక్షణారహితంగా దాడి చేశారని, ఆయన భార్యబిడ్డలు చేసుకున్న పుణ్యం వల్ల బయటపడ్డాడని, డిల్లీ నుంచి ఎస్సీ కమిషన్ ఇప్పటికే రెండుసార్లు నోటీసులు ఇచ్చిందని, అల్లాబక్షు విషయంలో మైనార్టీ కమిషన్ నుంచి నోటీసులు వచ్చాయని వాటిపై ఏ విధంగా స్పందిస్తారని ఆయన ప్రశ్నించాడు. ఎస్సీ ఎన్ని పాపాలు చేసినా నిన్ను కాపాడటం ఎవరితరం కాదన్నారు. ప్రజాసేవకు జిల్లా ఎస్పీ అర్హులు కాదని, ధర్నాలు చేస్తే కేసులు పెట్టడానికి మాత్రమే ఎస్పీ పనికొస్తారన్నారు. ఉదయగిరి.నారాయణ విషయంలో టీడీపీ ప్రశ్నించిన తరువాత సెక్షన్లను మార్చారని పోలీసులు ప్రజలకు సేవ చేయలేకపోతే జగన్ ఇంట్లో పోస్టింగులు వేయించుకోవాలన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభోత్సవంలో లోకేష్ టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ఏ అధికారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారని ఆయన గుర్తు చేశారు. రాబోయేది టీడీపీయేనని లోకేష్ పాదయాత్రకు రోజురోజుకు ఆదరణ పెరుగుతూ వస్తుందని, యువతలో మార్పు వచ్చి ప్రతి ఒక్కరికి తమ బాధ్యత గుర్తొచ్చి యువత అందరూ అందులో భాగస్వామ్యం అవుతున్నారన్నారు. విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ తనకు వైసీపీలో రమ్మని ఆఫర్ ఇచ్చే శక్తి ఎవరికి లేదని, అది ఎవరితరం కాదని, తాను ఒక లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఈ జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 60మంది ఎమ్మెల్యేలు టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్‌కి ప్రజల్లో గ్రాఫ్ పడిపోయిందని ఇదంతా రాష్ట్ర ప్రజలకు శుభసూచికమని, టీడీపీ వ్యక్తిగతాలకు సంబంధించిన పార్టీ కాదని, సమయాన్ని, సందర్భాన్ని బట్టి పార్టీ సమిష్టి నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో నలుగురు ఎమ్మెల్యేలు చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అయితే ఇప్పటి వరకు ఎవరు వస్తారనే అంశంపై అధిష్టానం మాతో చర్చించలేదని మేమందరం యువగళం పాదయాత్ర, తారకరత్న ఆరోగ్యం విషయంలో బిజీగా ఉన్నామని అపోహలకు, ఊహాగానాలకు స్పందించాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు జన్ని.రమణయ్య, చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, మాతంగి.కృష్ణ, పనబాక.భూలక్ష్మి, సారంగి.గున్నయ్య, జలదంకి.సుధాకర్, కనపర్తి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీఆర్యవైశ్యమహాలక్ష్మమ్మ అమ్మవారి 53 వ వార్షికోత్సవం



బుచ్చి జనవరి 31 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం కాశీపాళెంలోని శ్రీ ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారి సన్నిధిలో 53 వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా పూలంగి సేవ,లక్షకుంకుమార్చన అత్యంత భక్తి శ్రద్ధల నడుమ నిర్వహించారు.70 మంది దంపతులకు అమ్మవారి వస్త్రాలు,ప్రసాదాలు అందజేశారు.అనంతరం సహపంక్తి భోజనం నిర్వహించారు.సాయింత్రం అమ్మవారి కాశీ పాళెం పురవీదులలో గ్రామోత్సవం నిర వ్హించారు.పెద్దఎత్తున భక్తులు పాల్గోని అమ్మవారిని దర్శించు కున్నా రు.ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా పబ్బిశెట్టి హరికృష్ణా,ఉషారాణి, కుటుంబసభ్యులు ధన్విక్ నందా వ్యవ హరించారు.ఆలయ కమీటి ప్రెసిడెంట్ బండారు వేణుగోపాల్,రాజారమేష్, కనిగెల్పుల విశ్వనాద్, సరాబు తరుణ్‌కుమార్,తదితరులు పర్యవేక్షించారు.

కావలి విఎస్‌యు కళాశాలలో జాతీయ సదస్సు



కావలి రూరల్, జనవరి 31 ప్రభాతవార్త కావలి పట్టణంలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కళాశాలలో జంతుశాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యం.సుశీల ఆధ్వర్యంలో ఈ నెల 30,31వ తేదిలలో జీవ వైవిధ్యం, సంరక్షణపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.యం.సుందరవల్లి ముఖ్యఅతిధిగా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.రామచంద్రరెడ్డి విశిష్ట అతిధిగా పాలొన్నారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ యు.పి.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో జీవ వైవిధ్యంపై అవగాహన కల్పిస్తూ ఉపకులపతి ప్రొఫెసర్ జి.యం.సుందరవల్లి సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సదస్సులో భాగంగా సంరక్షణ స్థలమైన నేలపట్టుకు క్షేత్ర పర్యటనకు మంగళవారం సదస్సులో పాల్గొన్న సభ్యులను, విద్యార్థులను తీసుకొని వెళ్లారు.

హెల్మెట్లు ధరించి రోడ్డు ప్రమాదాలు నివారించండి



కోవూరు, జనవరి 31 ప్రభాతవార్త : రహదారులపై ప్ర యాణించే ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హె ల్మెట్లు ధరించి ప్రమాదాలు నివారించేందుకు సహక రించాలని రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి అన్నారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఆ యన పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విజయరావు ఆదే శాల మేరకు రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఇప్పటికే నెల్లూరు రూరల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పించేలా ర్యాలీలు కూడా చేపట్టడం జరిగిందన్నారు. అదేవిదంగా జాతీయ రహదారిలో ప్రమాదాలు ఎక్కు వగా జరిగే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో వేగనిరోధకాన్ని తగ్గించేలా రేడియం స్టిక్కర్లతో బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా ద్విచక్ర వాహనచోదకులు వేగ నియంత్రణను తమ అదు పులో ఉంచుకోవాలన్నారు. హెల్మెట్ ధరించకుండా మితిమీరిన వేగంతో ప్రయాణించి ప్రమాదాల బారిన పడి న తర్వాత భాధపడి ప్రయోజనం లేదన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం కూడా చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావు, ఇందుకూరుపేట ఎస్సై సీహెచ్ వాసు ఉన్నారు.

గణతంత్ర అవార్డు గ్రహీతకు సన్మానం



కోవూరు, జనవరి 31 ప్రభాతవార్త : కోవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె. రామకృష్ణారెడ్డి రెండు సంవత్సరాల కాలవ్యవధిలోనే జిల్లా అధికారుల చేతుల మీదుగా మూడు సార్లు ప్రశంసా అవార్డులు పొందడం అభినందనీయమని వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు మారంరెడ్డి వంశీధర్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో మంగళవారం కోవూరు సీఐ రామకృష్ణారెడ్డిని శాలువా, బొకేలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు శ్రీనివాసులు, మురళి, తదితరులు ఉన్నారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు, జనవరి 31 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం స్వా మివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగ రాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూ జలను సాంప్ర దాయబద్దంగా భక్తిశ్రద్ధల తో నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చా రు. పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో రుత్వికులు జయప్రకాష్ స్వామి, సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

జగన్ పాలనలో పెరిగిన దాడులు



నెల్లూరు జనవరి 31, ప్రభాతవార్త-వైద్యం వైసీపీ ఏర్పడిన సుమారు నాలుగేళ్ళ కాలంలో హత్యలు, అత్యాచారాలు, దాడులు పెరిగిపోయాయని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్ ధ్వజమెత్తారు. మంగళవారం నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భరత్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డిలు మా టాడుతూ వైసీపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలు సమయం దగ్గరపడడంతో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ఈ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

మూడేళ్ళలో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దళారుల చేత ధాన్యం కొను గోలు చేయించిన దుర్మార్గపు ప్రభుత్వాన్ని చరిత్రలో ఇప్పటి వరకు చూడలేదని, ఇకపై చూడబోమన్నారు. ఈ జిల్లాలో దళితులపై దాడులు పెరిగిపోయాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా పథకాలను అం దించడంలో ఈ ప్రభుత్వం దగ్గర నిధులు లేవని, కేంద్ర ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ గుర్తులతో ఇస్తోందని ఆరోపించారు. స్వంతంగా రాష్ట్ర ప్రభుత్వం రూపాయి ఖర్చు పెట్టాలంటే నిధులుండాలి కదా న్నారు. దళిత కార్యక్రమం పేరుతో చేపట్టిన కార్యక్రమాన్ని పోలీసులతో ఎలా అడ్డుకున్నారో గుర్తుంచుకుని రాబోయే రోజుల్లో అలాంటి వాటిని ధీటుగా ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

జగన్ ప్రశ్నించే ప్రతి పక్షాల గొంతు నొక్కుతూ వారిపై తిరిగి కేసులు మోపుతూ, జైళ్ళకు పంపిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించకూడదని, త్వర లోనే ఆ పార్టీకి ఓట్ల రూపంలో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అధికారులను సైతం ప్రభుత్వం గుప్పిట్లో పెట్టుకుని చేస్తున్న దురాగతాలను అడ్డుకునేందుకు సిద్ధం గా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇలాంటి దారుణాలకు ఒడిగడుతున్న ఈ వైసీపీకి చరమగీతం పాడాలని వారు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎమ్మెల్సీ వాకాటి.నారాయణరెడ్డి, సన్న పురెడ్డి.సురేష్‌రెడ్డి, కాకు.విజ యలక్ష్మి, జిల్లా ఇన్‌చార్జ్ రఘురామిరెడ్డి, విజయవాడ జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘునం దన్ రాజు, కందుకూరు.సత్యనారాయణ, బజ్జె.శ్రీనివాసులు, యర్రబోలు.రాజేష్, వంశీధర్‌రెడ్డి, అశోక్‌నాయుడు, కుడుముల.గిరికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ కబడ్డీ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ



నెల్లూరు జనవరి 31, ప్రభాతవార్త-వైద్యం రాష్ట్ర భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగ మోడీ కబడ్డీ 2023 పోటీలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ జిల్లాలో కూడా మోడీ కబడ్డీ పోటీల గోడపత్రికను నగరంలోని జిల్లా భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్, బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ రఘురామిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి, కాకు.విజయలక్ష్మిల చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ పోటీలు త్వరలోనే నగరంలోని ఎసీ సుబ్బారెడ్డి మైదానంలో నిర్వహించనున్నామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అశోక్‌నాయుడు, విష్ణుతేజ, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.ప్రవీణ్, ఎం.శివ, కె.కిరణ్, సాయి, జిల్లా కార్యదర్శి హర్ష, ఖాజామస్తాన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్, కార్తీక్, ఒంగోలు జిల్లా ఇన్‌చార్జ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు పతకాలు సాధించిన కరటంపాడు విద్యార్థులు



మర్రిపాడు జనవరి 31 ప్రభాతవార్త నెల్లూరుకి చెందిన అమీర్ ఆర్ట్స్ అకాడమి వారి ఆధ్వర్యంలో నిర్వహించినఆల్ ఇండియా చిల్డ్రన్స్ ఆర్ట్స్ కామీటేషన్‌లో కరటంపాడు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు.కరటంపాడు జడ్‌పి ఉన్నత పాఠశాలలకు చెందిన ఏడు మంది విద్యార్థులు చిత్రలేఖన పోటీలలో ఈ పతకాలు సాదించారు.పథకాలు సాదించిన విద్యార్థులను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తోట శ్రీనివాసులు మరియు ఇతర ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతు మొత్తం 55 మంది విద్యార్థులు పాల్గోనగా వారిలో మన పాఠశాల నుండి 7 మందికి బంగారు పతకాలు రావడం ప్రశంసనీయమని అన్నారు.మిగిలిన 48 మందికి ప్రశంసా పత్రాలు అందించినట్లు తెలిపారు.నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. అమూల్య,మేఘన,లోకేష్,కృష్ణ తేజా,సిందు,ఆశీఫా, పథకాలు సాదించిన విద్యార్థులు .

నాటు సారా కాయడం నుంచి విముక్తి



నెల్లూరు అర్బన్, జనవరి 31, ప్రభాతవార్త: రెండో విడత జీవనోపాధుల ఉపాధి కల్పనలో భాగంగా నెల్లూరు జిల్లాలోని బోగోలు మండలం కప్పరాళ్ల తిప్ప గ్రామంలోని 17 కుటుంబాలను నాటుసారా కాయడం నుంచి విముక్తి కల్పించి వారి కోరిక మేరకు ప్రత్యామ్నాయ జీవనోపాధులు ఏర్పాటు చేసుకునేందుకు గేదెలు, మేకల పెంపకం, చిన్న తరహా వ్యాపారాలకు సుమారుగా రూ.17 లక్షలను మంజూరు చేయడమైనది. జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు చేతుల మీదుగా ఈ చెక్ క్యాంపు కార్యాలయంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌ను పరిశీలించిన సీఐ కోటేశ్వరరావు



సైదాపురం, జనవరి 31, ప్రభా తవార్త: మండల కేంద్రమైన సైదా పురంలోని పోలీసుస్టేషన్‌ను రా పూరు సీఐ కోటేశ్వరరావు మంగళ వారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేసి పెండింగ్‌లో ఉన్న కే సుల వివరాలను ఎస్‌ఐ ఉమాశం కర్‌ను అడిగి తెలుసుకున్నారు. అ నంతరం బస్టాండు ప్రాంతంలో వా హనాలను తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధించి న సరైన పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని, లేని పక్షంలో చలానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్‌ఐ ఉమాశంకర్, కానిస్టేబుళ్లు ఉన్నారు.

విద్య, వైద్యంకు పెద్దపీట వేసిన సియం జగన్మోహన్‌రెడ్డి



కావలి, జనవరి 31 ప్రభాతవార్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యకు, వైద్యానికి పెద్దపీట వేశారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పాతవూరు రాజీవ్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో మంగళవారం అల్ట్రా సౌండ్ స్కానింగ్ సిస్టమ్‌ను ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే జగనన్న లక్ష్యమన్నారు. అందులో భాగంగా అర్బన్ హెల్త్ సెంటర్లలో గర్భవతుల కోసం అల్ట్రా సౌండ్ స్కానింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లలో కాన్పులు చేయించుకున్న మహిళలకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కావలి పాతవూరు ప్రజలందరూ ఈ వైద్య సేవలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వైసిపి నేత, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్రయాదవ్, వైసిపి నేతలు దామిశెట్టి సుధీర్‌నాయుడు,కలగయ్య, షాహుల్ హమీద్, కుందుర్తి కామయ్య, పందిటి కామరాజు, నాగాచారి, ఖమర్‌బాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, డాక్టర్లు పాల్గొన్నారు.

ఉదయగిరి ప్రజలకు మరింత సేవచేస్తా : మేకపాటి



ఉదయగిరి జనవరి 31 ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరిలోని వైసిపి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి,ప్రచార కార్యదర్శి శాంతకుమారి విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు ఈ మద్యకాలంలో తన అనారోగ్యం వలను నియోజకవర్గానికి దూరంగా ఉన్నానని అలాగే సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలవడం జరిగిందని గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమంలో చురుకుగా పాల్గోని ప్రజలకు మరింత చేరువ అవ్వాలని ఉదయగిరి టికెట్ మీకే నని హామి ఇచ్చారని తెలిపారు.ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన ఆర్.వి.టి పల్లికి చెందిన చిన్నతనంలోనే తల్లిదండ్రులు కోల్పోయిన శ్రీలక్ష్మీకి లక్షరూపాయాలు నగదు పది సంవత్సరాలకు ఫిక్సిడ్ డిపాజిట్ చేసి బాండ్ పేపర్‌ను శ్రీలక్ష్మీకుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. ఇదే విధంగా నియోజకవర్గంలో గడపగడపకు కార్యక్రమాన్ని చురుకుగా పాల్గొంటు పేదవారికి సహాయం అందిస్తు ముందుకు వెళాతమని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

18 నెలలు జైలులో వున్న జగన్‌కు అధికారం ఇస్తే ఇలానే దాపురిస్తుంది



కావలి, జనవరి 31 ప్రభాతవార్త 18 నెలల పాటు జైలులో వున్న జగ న్‌రెడ్డికి ముఖ్యమంత్రిగా అధికారం కట్టబెట్టడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి లేక అరాచక పాలనగా మారిందని టిడిపి కావలి నియోజ కవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బా నా యుడు తీవ్ర స్థాయిలో ధ్వజమె త్తా రు. ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్ర మంలో భాగంగా మంగళవారం కావలి పట్టణ 39వ వార్డులో ఇంటింటి టిడిపి కరపత్ర పంపిణీ ప్రచారం చేపట్టారు. వార్డులో నెలకొని వున్న సమస్యలు, పడుతున్న ఇబ్బందులను ప్రజలు మాలేపాటి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన వైసిపి అరాచక పాలనపై కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పిస్తూ మాట్లాడారు.

జగన్‌రెడ్డి పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్ని బోగస్ పథకాలేనని ఆరోపించారు. కేవలం 20 శాతం మందికే పథకాల లబ్ధి అందుతుందని మిగిలిన అర్హులందరిని జగన్‌రెడ్డి మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు. విద్యుత్ బిల్లులు, వాహనాలు, రకరకాల సాకులు చూపిస్తూ సంక్షేమ పథకాలలో భారీగా కోత విధిస్తున్నాడని విమర్శించారు.

జగన్‌రెడ్డి సియం అయ్యాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించలేక దౌర్భాగ్య పాలనను జగన్‌రెడ్డి కొనసాగిస్తున్నాడన్నారు. కావలి నియోజకవర్గంలో అవినీతి, దోపిడీ, అరాచకాలు, తప్పుడు కేసులు తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ఈసారి జగన్ మాయలో పడవద్దని ప్రజలకు మాలేపాటి విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడుని మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించి రాష్ట్రాన్ని బాగు చేసుకుందామని మాలేపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు,టిడిపి మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, వెంకట్రావు, పోతుగంటి శ్రీకాంత్, తోట కళ్యాణ్, రమణయ్య, బాబ్జీ, రాజేష్, మనోజ్, ఖాదర్‌ఆలి, మహిళా నేతలు శ్రీలక్ష్మి, అశ్విని, షేక్ మున్ని,లీలావతి, లక్ష్మి, అరుణ, బీబీజాన్, శేషమ్మ, చెన్నమ్మ, నాగూర్, శివ,నలమోతు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.